ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి
- పోచంపల్లిలో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం

పోచంపల్లిలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

గుర్రంపోడు, జూన్ 8 : ఆధ్యాత్మి చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆదివారం తేనేపల్లిలో జరిగిన దుర్గాదేవి కల్యాణమహోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, సచివాలయం, సీసీ రోడ్డు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. పోచంపల్లి, నడికుడలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చనమల్ల మాధవీజగదీశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దుర్గాదేవికి పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపిడి లక్ష్మీనర్సింహారెడ్డి, గట్టుపల్లి శ్రీనాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వడిత్యా నాగరాజు, సైదిరెడ్డి, రాజేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపీనాథ్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

- పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), జూన్ 8 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన మాగంటి.. సౌమ్యుడిగా, ప్రజానేతగా పేరు సంపాదించాడని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

- బీఆర్ఎస్ కొండమల్లేపల్లి మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి, జూన్ 8: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7,500 చొప్పున వానకాలం రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేసి, రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రైతుభరోసా ఎకరానికి రూ.7,500 ఇస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ.6వేలకు కుదించినప్పటికీ 2024 ఏడాది వానకాలం రైతులకు రైతు భరోసా వర్తింపజేయలేదన్నారు. యాసంగి రైతు భరోసా వేశామని గొప్పలు చెబుతున్న సీఎం, మంత్రులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో రైతుభరోసా ఇవ్వలేదన్నారు. తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కేసాని లింగారెడ్డి, రావుల సత్యనారాయణ, వరికుప్పల పాండు, రమావత్ దీప్లానాయక్, తోటపల్లి శ్రీను, ముశిని శేఖర్‌యాదవ్, నరేందర్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్ పాల్గొన్నారు.

నీళ్లు 'చిల్లు'తుండాల్సిందేనా?

రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'మిషన్ భగీరథ' ఏర్పాటుచేశారు. అయితే, ఈ లక్ష్యానికి అక్కడక్కడ ఆటంకాలు ఎదురవుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నల్లగొండ జిల్లా గుడిపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్‌నకు చిల్లుపడి గత 20 రోజులుగా నీరు వృథా అవుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వృథా నీటికి చెక్ పెట్టకపోవడంతో ఆ ప్రాంతం నీటి గుంటను తలపిస్తున్నది. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

- రామగిరి, జూన్ 8

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

కంచర్ల సోదరులకు ఆశీర్వచనాలు అందజేస్తున్న వేద పండితులు

పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

వైభవంగా మహాకుంభాభిషేకం

- ఉరుమడ్లలో ముగిసిన రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, ఉరుమడ్ల గ్రామంలో నాలుగురోజులుగా జరుగుతున్న రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం శాంతి కల్యాణంతో ముగిశాయి. ఆదివారం మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా నిర్వహించారు. చివరిరోజు మహిళలు బోనాలతో తరలివచ్చి గ్రామ దేవతలకు సమర్పించారు. ఉత్సవాలకు నల్లగొండ నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కంచర్ల సోదరుల అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సోమ భరత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ మాజీ చైర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు నలగాటి ప్రసన్నరాజ్, చకిలం అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, గోలి అమరేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు బండారు ప్రసాద్, మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలతో తరలివస్తున్న మహిళలు

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ, నల్లగొండ

విద్యార్థులను సన్మానిస్తున్న మత్స్య సంఘం బాధ్యులు

విద్యార్థులకు సన్మానం

చిట్యాల, జూన్ 8: ఎస్ఎస్సీ, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించిన పాండవ ముదిరాజ్ విద్యార్థులను మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎస్ఎస్సీలో పద్మోళ్ల రిత్విక్, ఆవుల జితేందర్, నిమ్మల స్నిగ్ధ, ఇంటర్‌లో గొడుగు లక్ష్మీభవాని, జోగు యశ్వంత్, సుందర్ మేఘవర్షిణిలను సన్మానించి, ఒక్కొక్కరికీ రూ. 1116లను నగదు పురస్కారంగా అందజేశారు. గత ఆరేండ్ల నుంచి ముదిరాజ్ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు సన్మానిస్తున్నట్లు అధ్యక్షుడు గొడుగు యాదగిరి తెలిపాడు.

బెల్టులు అందచేస్తున్న సుదర్శన్

కరాటేతో మనోధైర్యం

- దక్షిణ భారత జేకేఎస్ చీఫ్ సుదర్శన్

రామగిరి, జూన్ 8 : కరాటేతో మనోధైర్యం పెరుగుతుందని కరాటే దక్షిణ భారత జేకేఎస్ చీఫ్ రాపోలు సుదర్శన్, ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం ఎంవీఎన్‌లో విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానోత్సవంలో వారు మాట్లాడారు. జపాన్ కరాటే అసోసియేషన్ దక్షిణ భాతర రాష్ట్రాల చీఫ్ ఎగ్జామినర్ సుదర్శన్ మాస్టర్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల సైదులు, శిక్షకులు పాల్గొన్నారు.

శివాజీ పట్టాభిషేక శోభాయాత్ర

రామగిరి, .జూన్ 8: ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవ శోభాయాత్ర ఆదివారం రాత్రి నల్లగొండలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు వీరేల్లి చంద్రశేఖర్, పెద్దసంఖ్యలో యువత పాల్గొన్నారు.

రోడ్డు ఇలా... ప్రయాణమెలా ?

కొండమల్లేపల్లి, జూన్ 8: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా బీసీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి కురిసిన చిన్నపాటి వానకే మడుగును తలపిస్తున్నది. రోడ్డుపై పడ్డ నీరు బయటకు వెళ్లే దారి లేకపోవడంతో రోడ్డు మొత్తం వాన నీటితో నిండి దారి కనిపించడంలేదు. దీంతో ఈ మార్గం గుండా వెళ్లే ప్రజలు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. గత ఏడాది నుంచి చిన్నపాటి వానకే పెద్ద మడుగులా అవుతున్న విషయాన్ని పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, కాలనీ వాసులు కోరుతున్నారు.

కొండమల్లేపల్లి బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

'బడిబాట' కార్యక్రమంలో ఎంఈఓలు

కొండమల్లేపల్లి, జూన్ 8 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో నాగేశ్వర్ రావు కోరారు. ఆదివారం మండలంలోని గుడితండా, ఇస్లావత్‌తండాలో డోర్ టు డోర్ వెళ్లి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ట్రైనీ ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధనతో పాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య, నోటుపుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, జాన్‌నాయక్, సైదులు, గణేశ్, గీతాంజలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గుడితండాలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

చందంపేట : బడిబాటలో పాల్గొన్న ఎంఈవో, ఉపాధ్యాయులు

చందంపేట, జూన్ 8 : చందంపేట మండల కేంద్రంలో ఆదివారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో చందర్‌నాయక్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చందర్, శేఖర్, కొండయ్య, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ పండుగకు అంకురార్పణ

నిడమనూరు, జూన్ 8 : మండలంలోని సోమోరిగూడెంలో యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ పండుగ ఉత్సవాలకు వేద పండితులు అంకురార్పణ చేశారు. పండుగ సందర్భంగా ఆదివారం శాస్త్రోక్తంగా సామూహిక యజ్ఞపూజలు నిర్వహించారు. యాదవులంతా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా మేళతాళాలు, నృత్యాల నడుమ గొల్ల గంపలు సమర్పించారు. సోమవారం అమ్మవారికి బోనాలు సమర్పించనున్నట్లు యాదవులు తెలిపారు. కార్యక్రమంలో పెద్దగొల్ల సింగం చంద్రయ్య, గుండెబోయిన రామలింగయ్య, నూనె ఉపేందర్, ఉగ్గిడి రాము, మేకల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న యాదవులు

రాజకోటలో సినీ డైరెక్టర్ అశోక్ తేజ

రాజాపేట, జూన్ 8: మండల కేంద్రంలోని పురాతన రాజకోటను ఆదివారం ప్రముఖ సినీ డైరెక్టర్ అశోక్ తేజ సందర్శించారు. ఈ సందర్భంగా కోటలోని అంతఃపురాన్ని, కారాగారాలు, కోనేరు సైనిక ప్రాంగణం, ఎత్తైన రాతి బురుజులను పరిశీలించి రాజకోట చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటివరకు కన్నడలో నాలుగు, తెలుగులో ఓదెల రైల్వే స్టేషన్, ఓదెల-2 సినిమాలు చేశానని తెలిపారు. ఓదెల రైల్వే స్టేషన్‌లో హెబ్బా పటేల్ నటించగా, ఓదెల 2 లో తమన్నా హీరోయిన్‌గా నటించినట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో భారీ బడ్జెట్ తో సినిమా చేస్తున్నానని, అందులో హీరోకు సూపర్ పవర్స్ ఉంటాయని, కిల్లర్ కమర్షియల్ ప్రత్యేకంగా ఉంటాయని చెప్పారు. ఆయన వెంట పుల్లూరు వెంకటేశం ఉన్నారు.

'మృగశిర' సందడి

చేపలతో యువకుడి సరదా..

మృగశిర కార్తె ను పురస్కరించుకుని ఆదివారం జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొన్నది. కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదనే నానుడితో.. చేపల కోసం జనం ఎగబడ్డారు. దీంతో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. కార్తె ఆదివారం రావడం చేపల అమ్మకందారులకు మరింత కలిసొచ్చింది. బొచ్చె, రవ్వ, పాంప్లెట్లు, కొర్రమీను చేపల విక్రయంతోపాటు అక్కడే డ్రెస్సింగ్ చేయడంతో మార్కెట్లు మినీ జాతరలను తలపించాయి. సాధారణ రోజుల్లో బొచ్చ, రవ్వ కిలో రూ.150 ఉండగా మృగశిర సందర్భంగా రూ.250లకు విక్రయించారు. రూ.450 ఉండే కొర్రమీను రూ.600లకు అమ్మారు.

-నెట్‌వర్క్ నమస్తేతెలంగాణ, జూన్ 8

నల్లగొండలోని పానగల్ రోడ్డులో భారీగా చేపల కొనుగోళ్లు

మిర్యాలగూడ పట్టణంలోని నల్లగొండ రోడ్డులో..

సైనిక్ స్కూళ్లు ఏర్పాటుచేయాలని ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మట్టిమనిషి పాండురంగారావు

సైనిక్ స్కూళ్లు ఏర్పాటుచేయాలి : వేనేపల్లి

మిర్యాలగూడ, జూన్ 8 : 60 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, అనేక మంది అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణలో సైనిక్ స్కూల్ లేదని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా ప్లకార్డులతో నిరసన తెలిపి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న కోరుకొండ సైనిక్ స్కూల్ కాకుండా మరో మూడు కేటాయించారని, కానీ, తెలంగాణకు ఒక్కటీ కేటాయించలేదని పేర్కొన్నారు. కేంద్రం పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్త స్కూళ్లు ఏర్పాటుచేస్తున్నందున తెలంగాణలోనూ స్కూళ్లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. సైనిక్ స్కూళ్ల ఏర్పాటుకు సహకరిఆంచాలని, కోరుకొండలో మన విద్యార్థులను స్థానికులుగా గుర్తించేలా అనుమతివ్వాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

త్రిపురారం, జూన్ 8: మండలంలోని నీలాయిగూడెం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో 27 ఏండ్ల తరువాత పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించుకున్నారు. 1997-98 బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొని తమ అనుభవాలు, జీవితంలో సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు రవి, సుబ్రహ్మణ్యం, కలిమెల నాగయ్య, సాగర్‌రావు, జానీమియా, సూర్యనారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు రామలింగమ్మ, హేమలత, సైదమ్మ, లక్ష్మి, మాధవి, శోభ, పార్వతమ్మ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవి, శివ, శ్రీనివాస్, గోపాల్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం!

అవి ఏండ్లకాలం నాటి వృక్షాలు.. వాటికి ఏమైందో తెలియదు కానీ, వానకాలంలో చిగురించాల్సిన సమయంలో మోడువారి కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తుండడంతో అవి కూలి మీద పడే ప్రమాదం పొంచి ఉన్నదని రోడ్డుపై ప్రయాణించే పాదచారులు, వాహనదారులు భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ మోడువారిన వృక్షాలు నల్లగొండ నుంచి దేవరకొండకు వెళ్లే ప్రధాన రహదారి వెంట జువ్విగూడెం(ఠానేదారుపల్లి) నుంచి జూనూతుల మధ్య కనిపించాయి. సంబంధిత అధికారులు స్పందించి అవి కూలిపోక ముందే తొలగించి ప్రమాదం నుంచి రక్షించాలని వాహనదారులు కోరుతున్నారు.

- రామగిరి, జూన్ 8

డాక్టరేట్ పొందిన ఝాన్సీకి సన్మానం

చందంపేట(దేవరకొండ), జూన్ 8 : ఎలక్ట్రికల్ ఇంజినీర్ విభాగంలో 'లిథియం ఆయాన్' అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సతీశ్ ఆధ్వర్యంలో పరిశోధనకుగానూ గడ్డం ఝాన్సీ డాక్టరేట్ అందుకోవడంపై దేవరకొండ గ్రంథాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఓయూ రిటైర్డ్ వీసీ రామచంద్రం, పొనుగూరి లింగయ్య, పగిడిమర్రి సత్యమూర్తి, రంజాన్‌బేగ్, పున్న వెంకటేశ్వర్లు, బాషా, చంద్రమౌళి, ఖాదర్‌బాబా, శ్రీనివాస్, భిక్షమయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళ మృతి

మిర్యాలగూడ, జూన్ 8: ప్రమాదవశాత్తు కారు ఢీకొని మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని కిష్టాపురం గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకున్నది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని షాబూనగర్‌కాలనీకి చెందిన పొట్లూరి అలివేలు(35) తన తల్లి బొజ్జ యశోదతో కలిసి గుంటూరుకు శనివారం ఉదయం వెళ్లి తిరిగి సాయంత్రం 6గంటలకు గుంటూరు నుంచి మిర్యాలగూడకు లారీలో వస్తున్నారు. రాత్రి 10గంటల సమయంలో మార్గమధ్యంలో మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ శివారులోకి రాగానే లారీ డ్రైవర్ లారీని ఆపాడు. అలివేలు, యశోదలు బహిర్భూమికని లారీ దిగి వెళ్లి లారీ వద్దకు వస్తుండగా అదే సమయంలో గుంటూరు నుంచి మిర్యాలగూడ వైపు అతివేగంతో వస్తున్న కారు రోడ్డు దాటుతున్న అలివేలును ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన అలివేలు అక్కడికక్కడే మృతిచెందింది. ఈమేరకు అలివేలు తల్లి బొజ్జ యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.